క్లుప్తంగా

గోదావరి జలాలు విడుదల చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలు విడుదల చేయాలని వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు శనివారం హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. త్వరలోనే నీటిని విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుంభం సతీష్ గౌడ్, చెరుకు వేణురావు, శ్రీశైలం యాదవ్, ఎల్లంల యాకయ్య, అనిల్ గౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : తుంగతుర్తి నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు మాట్లాడారు. ఎర్రపహాడ్ దేశ్‌ముఖ్‌లకు చెందిన భూములను కొనుగోలు చేసిన రైతుల సమస్యను పరిష్కరించడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపెల్లి వీరన్న, బంటు బద్రి, పగిళ్ల అశోక్‌రెడ్డి, శ్రీకాంత్, ఇరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

మద్దిరాల : రైతులు పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి సుష్మిత అన్నారు. శనివారం రెడ్డిగూడెం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పశువులకు కృత్రిమ గర్భధారణ వల్ల కలిగే లాభాలు, సీజనల్ వ్యాధులు - వాటి నివారణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శంకర్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రలు నాగెల్లి శ్రవణ్‌కుమార్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన


మాచనపల్లిలో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ మంజులత

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కేసులు


ఎరువుల స్టాకును పరిశీలిస్తున్న అధికారి

తిరుమలగిరి : ఎరువుల ధరలను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ విక్రయిస్తే కేసులు నమోదవుతాయని తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి సీహెచ్.నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఏపీతోపాటు ఇతర ఎరువుల లింకులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వంటకాల ప్రదర్శన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు చేసుకొచ్చిన వంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇందిర, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాగరాజు, యాదగిరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.


వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

లింకు రోడ్లు బాగుపడేదెప్పుడో..

- జాజిరెడ్డిగూడెం మండలంలో 20కిపైగానే లింక్ రోడ్లు
- పక్కా రోడ్లకు నోచుకోక ప్రజలకు తప్పని వ్యయ ప్రయాస


రామన్నగూడెం-కుంచమర్తి మధ్య లింక్‌రోడ్డు


కాసర్లపహాడ్-వేల్పుచెర్ల గ్రామాల లింకు దారి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల అనుసంధాన రహదారులు అధ్వానంగా మారాయి. లింక్ రోడ్లు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ఈ అనుసంధాన రహదారులను పక్కా రోడ్లుగా మార్చి తమ ఇబ్బందులు తీర్చాలని వివిధ గ్రామాల ప్రజలు అధికారులకు ఎన్నో ఏళ్లుగా మొరపెట్టుకుంటున్నారు.

కంపచెట్లు.. అడుగడుగునా గుంతలు!

జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్ గ్రామం నుంచి వేల్పుచెర్ల, మర్రిబాయితండాలకు వెళ్లే అనుసంధాన రహదారులు అధ్వానంగా మారాయి. అలాగే రామన్నగూడెం-కుంచమర్తి మధ్య లింక్‌రోడ్డు కంపచెట్లతో నిండి బురదమయంగా మారింది. జాజిరెడ్డిగూడెం నుంచి కొత్తగూడెం వెళ్లే లింక్ రోడ్డు కూడా ఇలాగే మారింది. కొత్తగూడెం గ్రామస్తులు ఉపాధిహామీ కూలి డబ్బులు, పింఛన్ల కోసం ప్రతినెలా జాజిరెడ్డిగూడెం వెళ్తుంటారు. కానీ ఈదారి కంపచెట్లతో నిండి గుంతలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అడివెంల నుంచి తిమ్మాపురం వెళ్లే లింక్ రోడ్డు కూడా అధ్వానంగా తయారైంది. ఈదారి వెంట నిత్యం రైతులతోపాటు అడివెంల నుంచి తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌కు ప్రతిరోజు 20మందికి పైగానే విద్యార్థులు వెళ్తుంటారు. తిమ్మాపురం నుంచి కందగట్లకు వెళ్లే లింక్ రోడ్డు, అడివెంల నుంచి కోమటిపల్లికి, కుమ్మరిగూడెం గ్రామానికి వెళ్లే లింక్‌రోడ్డు, కోడూరు నుంచి తాళ్లసింగారం గ్రామానికి, కొమ్మాల నుంచి మర్రిబాయితండా, మేడిబాయితండా గ్రామాలకు, జాజిరెడ్డిగూడెం నుంచి పర్సాయపల్లికి, బొల్లంపల్లి నుంచి పర్సాయపల్లికి వెళ్లే రోడ్లతోపాటు వివిధ గ్రామాల్లో అనేక లింక్‌రోడ్లు కంపచెట్లతో నిండి, గుంతలమయమై అధ్వానంగా మారాయి. ఈ రహదారులు సరిగా లేక ఆయా గ్రామాలప్రజలు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుండటంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధికారులు వెంటనే ఈ లింక్‌రోడ్లను పక్కా రోడ్లుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

పక్కా రోడ్డుగా మార్చాలి



కొత్తగూడెం నుంచి జాజిరెడ్డిగూడెం వెళ్లే లింక్‌రోడ్డును పక్కా రోడ్డుగా మార్చాలి. ప్రతి నెలా పింఛన్లు, ఉపాధిహామీ పథకం కూలి డబ్బులు, ఇతర పనుల కోసం జాజిరెడ్డిగూడెం వెళ్లాల్సి ఉంటుంది. ఈ లింక్‌రోడ్డు సరిగా లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.
– రామసాని రవీందర్, కొత్తగూడెం

ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నాం



బొల్లంపల్లి గ్రామానికి ఇంత వరకు బీటీరోడ్డు లేదు. అలాగే గ్రామం నుంచి పర్సాయపల్లికి వెళ్లే రోడ్డు కూడా కంపచెట్లతో నిండి పాదచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వెంటనే బీటీరోడ్డుగా మార్చాలి.
– కేసాని రాహుల్, బొల్లంపల్లి

లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలి


మాట్లాడుతున్న ఎల్లూరి గోవిందు

భానుపురి : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు పట్టాలు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని, ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్లూరి గోవిందు డిమాండ్ చేశారు. సూర్యాపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శనివారం సీపీఎం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు కేటాయించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, మామిడి సుందరయ్య, గంగపురి శశిరేఖ, పిట్టల రాణి, వట్టే ఎర్రయ్య, మాదగోని మల్లయ్య, నాయకురాలు భిక్షమమ్మ పాల్గొన్నారు.

పుట్టిన ఊరును, చదివిన పాఠశాలను మరవద్దు


జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో కళావేదికను ప్రారంభిస్తున్న దాత

అర్వపల్లి : పుట్టిన ఊరును.. చదివిన పాఠశాలను ఎప్పటికీ మరువ వద్దని ఎంఈఓ బి. బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, దాత బ్రాహ్మణపల్లి దశరథరామయ్య-సరోజ దేవి దంపతుల ఆధ్వర్యంలో సుమారు రూ. 4లక్షల వ్యయంతో నిర్మించిన కళావేదికను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా దాత దశరథరామయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, రిటైర్డ్ హెచ్ఎం కుంభం రామ్మూర్తి, పాఠశాల చైర్‌పర్సన్ కె.వెంకట్‌రమణ, ఇన్‌చార్జ్ హెచ్ఎం కేసీహెచ్. వెంకట్‌రెడ్డి, పీఎస్ హెచ్ఎం ఇందిర, డాక్టర్ జయరాం, వి.ప్రభాకర్‌శర్మ, పి. రాజేశ్వర శర్మ, బి. శ్రీనివాసశర్మ, అనురాధ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొమిరెల్లి, రంగయ్య, అక్కులు, గ్రామస్తులు పోలెబోయిన కిరణ్, కుంభం సత్తయ్య, బింగి కృష్ణమూర్తి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆనందకర సంపూర్ణ జీవితం


మాట్లాడుతున్న షీటీమ్ ఎస్ఐ నీలిమ

సూర్యాపేటటౌన్ : రోజుకు ఒక గంట కేటాయించి యోగా, ధ్యానంపై దృష్టి పెడితే ఆనందకరమైన సంపూర్ణ జీవితం లభిస్తుందని షీ టీమ్ ఎస్ఐ నీలిమ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాహితీ హై స్కూల్‌లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగా, ధ్యానం వల్ల డ్రగ్స్‌కు, మద్యం మత్తు పానీయాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ధ్యాన గురువులు పాటి మహేందర్ రెడ్డి విద్యార్థులకు జ్ఞానవిద్యపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాహితీ హై స్కూల్ కరెస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రాంగి కాళిదాసు, షేక్ యూసుఫ్, యలగందుల రామకృష్ణ, పాటి సంధ్య, మద్ది వినయ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హోం మంత్రి అమిత్‌షా వైఖరి రాజ్యాంగ విరుద్ధం


భానుపురి : మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్


తిరుమలగిరిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

భానుపురి : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వైఖరి రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక హిందూ మతోన్మాదంతో రాజ్యాంగం ఆనవాలు లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేడు అంబేద్కర్ పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, తిరుమల, మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, పట్టణ కార్యవర్గ సభ్యులు రెగ్గటి లింగయ్య, ఎండీ పాషా, నాయకులు పాదిల లింగయ్య, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలి

తిరుమలగిరి : రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని సీపీఎం సీనియర్ నాయకుడు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమిత్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, రాములు, రమేష్, రామ్మూర్తి, శ్రీను, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలి

పెన్‌పహాడ్ : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అమిత్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

12వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్ష


సంఘీభావం ప్రకటిస్తున్న ధనుంజయ నాయుడు

భానుపురి : కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం దీక్షలు 12వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో ఉద్యోగులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి చిత్రాలను గీశారు. అనంతరం సీపీఐ అనుబంధం బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సరస్వతి, శైలజ, ఉపేంద్ర, మల్లీశ్వరి, ధనమ్మ, ఉప్పలయ్య, సుమలత, కృష్ణకుమారి, ఫయాజ్, శ్రీధర్, అంజయ్య, అరుణ, జానయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. శనివారం అన్నారం గ్రామంలోని సాయం చెరువు పరిధిలో ఎమ్మెల్యే సామేల్ సహకారంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులకు అన్ని విధాలుగా ఎమ్మెల్యే సామేల్ అండగా ఉంటారని అన్నారు. సాయం చెరువు కింద 60 నుంచి 70 ఎకరాల వరకు సాగు ఉండగా విద్యుత్ సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రూ.2.50లక్షల విలువ గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారని తెలిపారు. రైతుల సమస్యను వెంటనే పరిష్కరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే సామేల్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టగడ్పుల అనోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న అధికారులు

నూతనకల్ : విద్యార్థులు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని ఎంపీడీఓ సునీత, ఎంఈఓ రాములు నాయక్ అన్నారు. తాళ్లసింగారం గ్రామానికి చెందిన దుర్గాభవాని ఫౌండేషన్ వ్యవస్థాపక సీనియర్ సభ్యుడు జూలూరి వెంకటేష్ శనివారం అంబేద్కర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ. 25వేల విలువ చేసే స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వినో ద, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఇరుగు సోమయ్య, ప్రధానోపాధ్యాయులు సాయిలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం


ఆత్మకూరులో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో..

సూర్యాపేటటౌన్ : ప్రముఖ శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడారు. గణితంలో మంచి మెళకువలు సాధించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి పాల్గొన్నారు.

నాగారం : గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని నాగారం, పసునూర్, ఈటూరు, వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో శనివారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితంలోని సూత్రాలపై క్విజ్, ముగ్గులు, పోస్టర్లు, 3డీ, 2డీ ఆకారాలు, లాజిక్స్ తదితర వాటిపై పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యకార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్, జీహెచ్ఎంలు కృష్ణమూర్తి, జ్ఞానేశ్వరచారి, బూరా నోద్దీన్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నూతనకల్ : బ్లూ కలర్‌లో తయారు చేసిన వస్తువులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నూతనకల్ : అపర గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ అని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. అలాగే బ్లూ కలర్ డే, అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర సంబంధిత పరికరాలను, సూత్ర నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. చిన్నారులు బ్లూ కలర్ డే సందర్భంగా బ్లూ కలర్‌లోని వస్తువులను, పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి, బిక్కి రామన్న, మతిన్, యశ్వంత్, రమేష్, సౌమ్య, రాజేశ్వరి, ప్రియాంక, నవ్య, మౌనిక, సునీత, పావని, ప్రియాంక, యాష్మిన్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ఆత్మకూరు (ఎస్) : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా పాఠశాలలో గణితంపై సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్ రెడ్డి, మల్లారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం కుంభం ప్రభాకర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.నర్సయ్య, వి.కృష్ణయ్య, సీహెచ్.రవీందర్, కె.రవీందర్, కొండా వెంకన్న, మురళీకృష్ణ, శేఖర్, మాధవి, రెహానాబేగం, కె.సీనయ్య, సీహెచ్.శ్రీనివాస్, రామాంజనేయులు పాల్గొన్నారు.




సూర్యాపేట టౌన్ : జయ పాఠశాలలో గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు


నాగారం : పసునూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బహుమతులను ప్రదానం చేస్తున్న ఎంఈఓ

50 మంది పేదలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ ఇరుగు సంసోన్

సూర్యాపేటటౌన్ : అజయ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ ఇరుగు సంసోన్ పాస్టర్ ఆధ్వర్యంలో సూర్యాపేట మండల పరిధిలోని రామారం గ్రామంలోని చర్చిలో శనివారం 50 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాస్టర్ సంసోన్ మాట్లాడారు. క్రిస్మస్ పండుగ అంటే సకల జనుల సంతోషమని తెలిపారు. ఏసుక్రీస్తు సర్వ మానవాళికి సుఖాన్ని, సంతోషాన్ని ఇచ్చేందుకు ఈ లోకానికి వచ్చారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తీగల నరసయ్య, రిటైర్డ్ మాస్టర్ బోడ లింగయ్య, లూకా, కొచ్చర్ల నరేష్, మేకల లింగయ్య, అంజయ్య, సోమయ్య, పరశురాములు, నాగయ్య, ఏలియా, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే


అర్వపల్లి : తిమ్మాపురంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు

అర్వపల్లి : ఇందిరమ్మ ఇళ్ల సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. మండలంలో ప్రజాపాలన నందు 8,422 దరఖాస్తులు రాగా 17మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నట్లు ఎంపీఓ టి.గోపి తెలిపారు. శనివారం వివిధ గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు సుధీర్‌రెడ్డి, యాదమ్మ పాల్గొన్నారు.

లబ్ధిదారులు అందుబాటులో ఉండాలి

అర్వపల్లి : ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారంతా సర్వే సందర్భంగా ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి కోరారు. జాజిరెడ్డిగూడెంలో జరుగుతున్న సర్వేను శనివారం పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డులను అందుబాటులో ఉంచుకొని సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, ఎన్యుమరేటర్ మాగి నాగయ్య, నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, మాదగాని విక్రం, నారాయణ, వెంకట్‌రెడ్డి, నిరంజన్, కిరణ్, సర్దార్, సోమయ్య, నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడారు. నాగారంలో ఇళ్ల కోసం ప్రజాపాలనలో సుమారు 894 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి ఇందిరమ్మ కమిటీ బృందం వెళ్లి దరఖాస్తుదారుల రేషన్‌కార్డు, ఇంటి ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి పన్ను రశీదు, ఇంటి ప్రస్తుత పరిస్థితిని తెలిపే ఫొటో తీసుకుని ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, చిప్పపల్లి మల్సూర్, జీపీ సిబ్బంది మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన డ్రైవర్ వేముల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పంపించిన రూ.10వేల ఆర్థికసాయాన్ని శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజు, కూరాకుల యుగెంధర్, వేముల రమేష్, వేముల భిక్షం, దిర్శనపు రాజేష్, కె.సాయి, బి.వీరమల్లు, డి.శ్రీను, కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాలు

అర్వపల్లి : ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం 6వరోజు అర్చకులు ఆరవ పాశురాన్ని పఠించారు. మహిళలు గోదాదేవికి కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు గుడిపల్లి సులోచన, పున్న హరిప్రసాద్, శిగ రవి, పెద్ది నారాయణ, శేఖర్, సదాలక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ మోసాలకు గురికావొద్దు

అర్వపల్లి : అర్వపల్లి పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ రవి శనివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిజిస్టర్లు, కిట్లు, పాత వాహనాలను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐలు రాములు, రామకోటి, సిబ్బంది పాల్గొన్నారు.


పోలీస్‌స్టేషన్‌లో కిట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ రవి